రామాయంపేట సీతయ్య గుడి

## కోనేరుకు మళ్లీ జీవం

- యువత ముందడుగు – శుభ్రత కార్యక్రమంతో పునరుద్ధరణకు శ్రీకారం
- మహిమాన్వితమైన శివాలయం సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేయాలి
- సీతయ్య గుడి అంటే తెలియని వారు లేరు

2




www.siridaily.com

RNI TG TEL/ 26/A0381

# సిరి

People's Voice వార్తపత్రిక

ఆదివారం 15-03-2026

సంపుటి (Volume) : 2

సంచిక (Issue) 84

MEDAK, SANGAREDDY, SIDDIPET

పేజీలు : 10





# డొమెస్టిక్ సిలిండర్ల అక్రమ వాడకం

### యుద్ధం నేపత్యంలో రామాయంపేటలో గ్యాస్ కొరత

- యుద్ధం భయంతో గ్యాస్ ధరలకు రెక్కలు
- పానీ పూరి బండ్ల నుంచి.. పెద్ద పెద్ద హోటల్లో నిబంధనలు ఉల్లంఘన
- ఎక్కడ కట్టెల పొయ్యి జాడే లేదు
- నామమాత్రంగా అధికారుల తనిఖీలు
- ఇలాగైతే రామాయంపేటలో కూడా గ్యాస్ కష్టాలు తప్పవేమో?

3

యుద్ధం ...యుద్ధం... యుద్ధం.... ఈ పేరు వింటేనే సామాన్యులు భయపడి పోతున్నారు. కారణం అక్కడ మొదలైన యుద్ధం మన దేశానికి రాకున్న, అత్యవసర వస్తువులపై ప్రభావం పడుతుంది అన్న భావన వ్యక్తం అవుతుంది... అయితే యుద్ధంతో మనకు ఎలాంటి నష్టం లేదని, గ్యాస్ , పెట్రోల్ కొరత లేదంటూ అధికారులు మాత్రం మరి ప్రెస్ మీట్ పెట్టి ప్రజలకు తెలిసే విధంగా ప్రకటిస్తున్నారు. మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ల వాడకం ఎక్కువగా ఉంది.. అయితే గృహ అవసరాలకు మాత్రమే వినియోగించాల్సిన ఈ సిలిండర్లు ప్రతిరోజు పక్కదారి పడుతున్నాయి. రామాయంపేట పట్టణంలో మిర్చి బండ్లు, పానీపూరి బండ్లు, వివిధ రకాల ఫాస్ట్ ఫుడ్, టిఫిన్ సెంటర్లు, రెస్టారెంట్లు... ఇలా ఏ షాపు చూసినా డొమెస్టిక్ సిలిండర్లా కనపడుతుంది. వ్యాపారస్తులు దర్జాగా డొమెస్టిక్ సిలిండర్లను వాడుతున్న.. పట్టించుకోవాల్సిన సంబంధిత అధికారులు చోద్యం చూస్తున్నారు అన్న విమర్శలు వినపడుతున్నాయి.

రామాయంపేట, (సిరి న్యూస్)






భక్తుల వీరభద్ర నినాదాలతో సాగిన

## విమాన రథోత్సవం

- రాత్రంతా యువకుల కేరింతలు, మహిళల కోలాటాలు
- ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు
- రథోత్సవానికి భక్తులు భారీ హాజరు

6





## ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ నిర్మాణం అద్భుతం

- దేశంలోనే అత్యధిక టెక్నాలజీ వినియోగం
- 22న సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం
- రూ.40 కోట్లతో ఆయిల్ రిఫైనరీ యూనిట్ నిర్మిస్తాం
- ప్రతి జిల్లాలో ఆయిల్ ఫామ్ ప్యాక్టరీ ప్రారంభిస్తాం
- రైతులు ఆయిల్ ఫామ్ పై దృష్టి సారించాలి
- 20, 21, 22 తేదీలలో ఫ్యాక్టరీ ఆవరణలో రైతు మేళా
- మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్
- ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ఏర్పాట్లను పరిశీలించిన మంత్రులు

4

## కాంగ్రెస్ నిరసనలో రభస!

ప్రధాని మోడీ దిష్టిబొమ్మ దగ్ధం చేసిన జగ్గారెడ్డి

- అడ్డుకొని దిష్టిబొమ్మ లాక్కెళ్ళిన పోలీసులు
- పంతం నెగ్గించుకున్న జగ్గారెడ్డి
- మళ్లీ తెచ్చి దగ్గం చేసిన జగ్గారెడ్డి



5

## మెదక్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం





- బైక్ ని ఢీకొట్టిన ఆర్టీసీ బస్సు
- ముగ్గురు మృతి
- ప్రమాదంలో తండ్రి కొడుకు దుర్మరణం
- ఘటన స్థలాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు

8










# రామాయంపేట సీతయ్య గుడి

# కోనేరుకు మళ్లీ జీవం

- యువత ముందడుగు – శుభ్రత కార్యక్రమంతో పునరుద్ధరణకు శ్రీకారం
- మహిమాన్వితమైన శివాలయం సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేయాలి
- సీతయ్య గుడి అంటే తెలియని వారు లేరు



**రామాయంపేట, మార్చి 14 (సిరి న్యూస్) :** మంచి పనికి ఎంత త్వరగా శ్రీకారం చుడితే అంత మంచిది.. రామాయంపేట పట్టణంలోని సిద్దిపేట రోడ్డుపై ఒకప్పటి సాంబయ్య బావి ఎదురుగా ప్రధాన రహదారి ఆనుకొని ఉన్న ఈ సీతయ్య గుడి (శ్రీ రాజ రాజేశ్వర స్వామి దేవాలయం) ఎంత ప్రాచీనమైందో చెప్పడానికి ఇక్కడి కోనేరు ఒక్కటే ప్రభల నిదర్శనం... అయితే ప్రస్తుతం కోనేరు వాడకంలో లేక పోవడం వల్ల ఆ కోనేరు లో కొంతమంది స్థానికులు చెత్త చెదారం పడేయడం వల్ల ప్రస్తుతం కోనేరు పరిస్థితి దారుణంగా తయారైంది. పట్టణంలోని అత్యంత పురాతన దేవాలయాల్లో ఒకటైన శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో (సీతయ్య గుడి) ఉన్న కోనేరును స్థానిక యువత శుభ్రపరిచారు. ఎన్నో సంవత్సరాలుగా నిర్లక్ష్యానికి గురైన ఈ కోనేరులో చెత్తాచెదారం, చెట్ల కొమ్మలు, వ్యర్థాలు పేరుకుపోయి శిథిలావస్థకు చేరింది. ఒకప్పుడు ఈ కోనేరులో భక్తులు స్నానాలు చేసి దేవాలయ దర్శనం చేసుకునేవారని వారు గుర్తు చేసుకున్నారు. ఈ పరిస్థితిని గమనించి సేవా సంకల్పంతో ముందుకు వచ్చిన పట్టణానికి చెందిన సచిన్ సాగర్ ఆధ్వర్యంలో యువత శుభ్రత కార్యక్రమాన్ని చేపట్టారు. అయితే శుభ్రత కార్యక్రమానికి ముందు రామాయంపేటకు చెందిన ఒక యువకుడు కోనేరులో ఉన్న దుస్థితిని ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేయగా, ఆ పోస్టుకు స్పందించిన యువత పెద్ద ఎత్తున ముందుకు వచ్చి శుభ్రత కార్యక్రమంలో పాల్గొన్నారు. కాలక్రమేణా శుభ్రత లేకపోవడంతో కోనేరు దుర్వస్థకు చేరింది. ఈ పరిస్థితిని గమనించి స్థానిక సేవా సంకల్పంతో ముందుకు వచ్చిన సచిన్ సాగర్ మరియు యువత శుభ్రత కార్యక్రమాన్ని చేపట్టారు. గత ఆదివారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో రాజ రాజేశ్వరి యూత్ మరియు ఎస్సీ ఉప్పర్ బస్తీ యూత్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. యువత స్వయంగా కోనేరులోకి దిగి ఎన్నో సంవత్సరాలుగా పేరుకుపోయిన చెట్ల కొమ్మలు, చెత్తాచెదారం, ఇతర వ్యర్థాలను బయటకు తీశారు. నీటిలోకి దిగి ఈత కొడుతూ కోనేరులో పేరుకుపోయిన వ్యర్థాలను బయటకు తీయడం ద్వారా సేవా భావాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమం చూసిన స్థానికులు యువత సేవను అభినందించారు. తదుపరి దశగా కోనేరులో ఉన్న నీటిని మోటార్ సహాయంతో పూర్తిగా బయటకు తీసి మరింత శుభ్రపరిచే కార్యక్రమాన్ని చేపట్టాలని యువత నిర్ణయించింది. కోనేరును పునరుద్ధరించి మళ్లీ భక్తులకు ఉపయోగపడేలా చేయాలనే లక్ష్యంతో వారు ముందుకు వస్తున్నారు. ఈ కార్యక్రమానికి పూర్తి మద్దతు ఉంటుందని, కోనేరులో నీరు బాగా ఉన్నందున మోటార్ పంపుల సాయంతో బయట ఎత్తిపోయే కార్యక్రమం చేపడతామని రామాయంపేట మున్సిపల్ చైర్ పర్సన్ గజవాడ లావణ్య నాగరాజు గుప్తా తెలిపారు. ఈ దేవాలయానికి అనాదిగా వంశపారంపర్య పూజారి అయిన కీర్తిశేషులు, స్వర్గీయ దోర్భల,గడీల కృష్ణమూర్తి శర్మ(కిష్టయ్య పంతులు) కుమారులు ప్రధాన పూజారులుగా ఉన్నారు. చెత్త చెదారం తో నిండి ఉన్న ఈ కోనేరును యువత శుభ్ర పరచడం గొప్ప విషయమని, ఈ కోనేరులో మళ్లీ వినియోగంలోకి తీసుకురావాల్సిన అవసరం ఉందని ఆలయ ప్రధాన పూజారి దోర్భల బాలశేకర శర్మ తెలిపారు. ఈ మహిమాన్వితమైన శివాలయం సమగ్ర అభివృద్ధికి స్థానిక నాయకులు, ప్రభుత్వం ఈతోదిక సహాయ సహకారాలు అందించాలని శర్మ కోరారు. అలాగే స్థానిక సీనియర్ జర్నలిస్ట్ డి.జి. శ్రీనివాస శర్మ కూడా ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ యువతకు అవసరమైన సహకారం అందిస్తామని పేర్కొన్నారు. రామాయంపేట పిఎసిఎస్ మాజీ చైర్మన్ బాధే చంద్రం మాట్లాడుతూ పట్టణంలోని పురాతన ఆలయాలు మరియు వాటి కోనేరుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అభిప్రాయం వ్యక్తం చేశారు. పవిత్రమైన పది చేతులు కలిస్తే ఎంత గొప్ప మార్పు సాధ్యమవుతుందో ఈ కార్యక్రమం ద్వారా నిరూపితమవుతుందని చంద్రం తెలిపారు. కోనేరును పూర్తిగా శుభ్రపరిచి భక్తులకు మళ్లీ ఉపయోగపడేలా చేయాలని యువత తీసుకున్న సంకల్పాన్ని అభినందిస్తూ, ఈ సేవా కార్యక్రమానికి పట్టణ ప్రజలు, భక్తులు అందరూ సహకరించాలని కోరారు. రామాయంపేటలోని పురాతన సీతయ్య గుడి కోనేరును పునరుద్ధరించేందుకు యువత ముందుకు రావడం స్థానికంగా ప్రశంసలు అందుకుంటోంది.









- యుద్ధం భయంతో గ్యాస్ ధరలకు రెక్కలు
- పానీ పూరి బండ్ల నుంచి.. పెద్ద పెద్ద హోటల్లో నిబంధనలు ఉల్లంఘన
- ఎక్కడ కట్టెల పొయ్యి జాడే లేదు
- నామమాత్రంగా అధికారుల తనిఖీలు
- ఇలాగైతే రామాయంపేట లో కూడా గ్యాస్ కష్టాలు తప్పవేమో?

# డొమెస్టిక్ సిలిండర్ల అక్రమ వాడకం

## యుద్ధం నేపత్యంలో రామాయంపేటలో గ్యాస్ కొరత

**రామాయంపేట, మార్చి 14 (సిరి న్యూస్)** యుద్ధం ...యుద్ధం... యుద్ధం.... ఈ పేరు వింటేనే సామాన్యులు భయపడి పోతున్నారు. కారణం అక్కడ మొదలైన యుద్ధం మన దేశానికి రాకున్న, అత్యవసర వస్తువులపై ప్రభావం పడుతుంది అన్న భావన వ్యక్తం అవుతుంది... అయితే యుద్ధంతో మనకు ఎలాంటి నష్టం లేదని, గ్యాస్ ,పెట్రోల్ కొరత లేదంటూ అధికారులు మాత్రం మరి ప్రెస్ మీట్ పెట్టి ప్రజలకు తెలిసే విధంగా ప్రకటిస్తున్నారు. మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ల వాడకం ఎక్కువగా ఉంది.. అయితే గృహ అవసరాలకు మాత్రమే వినియోగించాల్సిన ఈ సిలిండర్లు ప్రతిరోజు పక్కదారి పడుతున్నాయి. రామాయంపేట పట్టణంలో మిర్చి బండ్లు, పానీపూరి బండ్లు, వివిధ రకాల ఫాస్ట్ ఫుడ్, టిఫిన్ సెంటర్లు, రెస్టారెంట్లు... ఇలా ఏ షాపు చూసినా డొమెస్టిక్ సిలిండర్లా కనపడుతుంది. వ్యాపారస్తులు దర్జాగా డొమెస్టిక్ సిలిండర్లను వాడుతున్న.. పట్టించుకోవాల్సిన సంబంధిత అధికారులు చోద్యం చూస్తున్నారు అన్న విమర్శలు వినపడుతున్నాయి. రామాయంపేట పట్టణంలో హెచ్.పీ గ్యాస్ ఏజెన్సీ ఉంది. ఏజెన్సీ ద్వారా వినియోగదారులకు, వ్యాపారస్తులకు సిలిండర్లు పంపిణీ అవుతున్నాయి. అయితే యుద్ధం నేపథ్యంలో ముందు జాగ్రత్త చర్యగా స్థానిక తహసీల్దార్ రజనీకుమారి హెచ్.పీ గ్యాస్ ఏజెన్సీని ఆకస్మికంగా తనిఖీ చేసిన సందర్భంలో గ్యాస్ ఏజెన్సీ యాజమాన్యం కు అధికారులు కొన్ని హెచ్చరికలు చేశారు. డొమెస్టిక్ సిలిండర్లను అక్రమంగా వ్యాపారస్తులకు అమ్మితే క్రిమినల్ కేసు తో పాటు, జైలుకు వెళ్లాల్సి వస్తుందనీ తాసిల్దార్ హెచ్చరించారు. ఇవన్నీ బాగానే ఉన్నా... మరి రామాయంపేట పట్టణంలో కమర్షియల్ వ్యాపారుల వద్ద ఎక్కడ చూసినా డొమెస్టిక్ సిలిండర్ల వాడకం కనిపిస్తుంది.. మరి ఇవన్నీ సిలిండర్లు ఎక్కడి నుంచి వచ్చాయో? అధికారులు లెక్క తేల్చాల్సి ఉంది... తాజాగా శనివారం మధ్యాహ్నం రామాయంపేట పట్టణంలో రెవెన్యూ అధికారులు వివిధ దుకాణాలపై దాడులు జరిపి కేవలం 6 సిలిండర్లు మాత్రమే పట్టుకున్నామని తెలిపారు. పట్టుకున్న సిలిండలను ఆర్ఐ పోలీసులకు అప్పగించారు.

### హోటల్లు, దాబాల్లో తనిఖీలు.. డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ల అక్రమ వినియోగం బట్టబయలు 6 సిలిండర్లు స్వాధీనం

రామాయంపేట పట్టణంలో హోటళ్లు, రెస్టారెంట్లు, టీ స్టాల్లు, దాబాలు మరియు ఇతర వాణిజ్య కేంద్రాల్లో డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ల అక్రమ వినియోగంపై రెవెన్యూ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. గృహ అవసరాలకు మాత్రమే వినియోగించాల్సిన డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను వాణిజ్య అవసరాలకు ఉపయోగిస్తున్నారనే సమాచారంతో ఈ తనిఖీలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. పట్టణంలోని పలు హోటళ్లు, దాబాలు మరియు వ్యాపార కేంద్రాల్లో తనిఖీలు చేపట్టగా గృహ వినియోగానికి ఇచ్చే డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను వాణిజ్య అవసరాలకు వినియోగిస్తున్నట్లు గుర్తించారు. ఈ క్రమంలో దామరచెరువు శివారులో ఉన్న హర్యానా దాభాలో 3 సిలిండర్లు, నందిని హోటల్‌లో 1 సిలిండర్, అలాగే సిద్దిపేట చౌరస్తాలోని మరొక హోటల్‌లో 2 సిలిండర్లు స్వాధీనం చేసుకున్నారు. మొత్తం 6 డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను అధికారులు స్వాధీనం చేసుకుని పోలీసులకు అప్పగించారు. ఈ సందర్భంగా రెవెన్యూ అధికారులు మాట్లాడుతూ గృహ అవసరాల కోసం ప్రభుత్వం సబ్సిడీతో అందించే డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను హోటళ్లు, రెస్టారెంట్లు, దాబాలు వంటి వాణిజ్య కేంద్రాల్లో వినియోగించడం నిబంధనలకు విరుద్ధమని తెలిపారు. ఇలాంటి చర్యలు కొనసాగితే సంబంధిత యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పట్టణంలో గ్యాస్ సిలిండర్ల దుర్వినియోగాన్ని అరికట్టేందుకు ఇకపై కూడా తరచూ తనిఖీలు నిర్వహిస్తామని రెవెన్యూ అధికారులు పేర్కొన్నారు. ఈ తనిఖీల్లో రెవిన్యూ ఇన్స్పెక్టర్ గోపి మరియు సిబ్బంది పాల్గొన్నారు.



- దేశంలోనే అత్యధిక టెక్నాలజీ వినియోగం
- 22న సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం
- రూ.40 కోట్లతో ఆయిల్ రిఫైనరీ యూనిట్ నిర్మిస్తాం
- ప్రతి జిల్లాలో ఆయిల్ ఫామ్ ప్యాక్టరీ ప్రారంభిస్తాం
- రైతులు ఆయిల్ ఫామ్ పై దృష్టి సారించాలి
- 20, 21, 22 తేదీలలో ఫ్యాక్టరీ ఆవరణలో రైతు మేళా
- మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్
- ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ఏర్పాట్లను పరిశీలించిన మంత్రులు





# ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ నిర్మాణం అద్భుతం

**సిద్దిపేట మార్చి 14 ( సిరి న్యూస్)** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి త్వరలో ప్రారంభించనున్న సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెట్ట గ్రామంలో 300 కోట్ల రూపాయలతో నిర్మించిన ఆయిల్ ఫెడ్ వారి ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని పరిశీలించిన రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమశాఖ మంత్రిపొన్నం ప్రభాకర్, ఆయిల్ఫేడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి. జిల్లా కలెక్టర్ కె.హైమావతి, ఆయిల్ పెడ్ ఎండి యాష్మిన్ భాషా, సిద్దిపేట కమిషనర్ ఆఫ్ పోలీస్ రష్మి పెరుమాళ్ తదితరులు పాల్గొన్నారు. తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. దేశంలోనే అత్యధిక టెక్నాలజీ తో నర్మెటలో నిర్మించిన ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని ఈనెల 22వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించేందుకు ముఖ్యమంత్రి ని సమయం కోరడం జరిగిందని అన్నారు. అదే రోజు 40 కోట్ల రూపాయలతో ఆయిల్ రిఫైనరీ యూనిట్ నిర్మాణానికి కూడా శంకుస్థాపన చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటివరకు రాష్ట్రంలో గల ఆయిల్ పంప్ ఫ్యాక్టరీలో క్రూడ్ ఆయిల్ మాత్రమే తీయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అందించిన ప్రోత్సాహం, అద్భుతమైన భూగర్భ జలాలు, మద్దతు ధర, సన్న వడ్లకు బోనస్ ఇవ్వడం మూలంగా మన రాష్ట్రంలో వరిని అత్యధిక శాతం పండిస్తున్నారని దాంతో దేశంలోనే అత్యధిక వరి పండే రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం నిలిచిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో పండే బియ్యాన్ని కొనననని తెగేసి చెప్పిందని ఈ సమయంలో పంట మార్పిడి చేసుకోవాల్సిన ఆవశ్యకత రైతులకు ఎంతైనా ఉందని అన్నారు. ముఖ్యంగా ఎలాంటి చీడ, పీడ బాధలు, అడవి పందులు, కోతులు, వడగండ్ల వానల బాధలు లేని రైతుకు స్థిరమైన అధిక ఆదాయాన్ని సమకూర్చే ఆయిల్ ఫామ్ తోటల పెంపకానికి రైతులు ముందుకు రావాలని అన్నారు. రైతులు ధైర్యంగా ముందుకు వచ్చి ఆయిల్ ఫామ్ పంటలు పండించాలని అన్నారు. వ్యవసాయ శాఖ మంత్రిగా మొదటి సంతకం నర్మెట్ట ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ నిర్మాణానికి చేశానని అప్పుడు 12000 ఉన్న ధర ఇప్పుడు 21 546 కు చేరిందని అన్నారు. 25 వేల పెంచాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నానని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని వాతావరణం ఆయిల్ ఫామ్ పంటలు పండడానికి అనుకూలమైనవని, రాష్ట్రంలో 20 లక్షల ఎకరాలలో, దేశవ్యాప్తంగా 70 లక్షల ఎకరాల్లో పంటలు పండించడానికి అనుకూలమని అన్నారు. వంట నూనెల కోసం ప్రతి సంవత్సరం మన దేశం లక్ష కోట్ల రూపాయలు ఖర్చు చేసి మలేషియా, ఇండోనేషియా లాంటి దేశాల నుండి ఆయిల్ ను దిగిమతి చేసుకుంటుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రానికి సెంట్రల్ పాయింట్ లో ఉన్న సిద్దిపేట లో నిర్మించిన ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల ఆయిల్ ఫామ్ రైతులకు అందుబాటులోకి ఉంటదని తెలిపారు. ఫ్యాక్టరీ ని ప్రారంభించడంతో పాటు 20, 21, 22 తేదీలలో ఫ్యాక్టరీ ఆవరణలో రైతు మేళా నిర్వహించి, వ్యవసాయ పనిముట్ల ను ప్రదర్శించి వ్యవసాయ శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు మరియు అనుభవం గల ఆయిల్ ఫామ్ రైతులచే రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... ఈ మధ్య గుజరాత్ వెళ్లినప్పుడు అక్కడ పాల సేకరణ గ్రామీణ స్థాయి నుండి జరుగుతుంది..అక్కడి అమూల్ పాలు దేశ వ్యాప్తంగా వ్యాపించాయి. ఇక్కడ ఆయిల్ ఫామ్ కి తుమ్మల నాగేశ్వరరావు స్టార్ట్ చేశారు..ప్రతి జిల్లాలకు ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభించాలని బావిస్తున్నారు..ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ గతంలో ప్రతిపాదనలు జరిగినప్పటికీ 300 కోట్లు కేటాయించి తుమ్మల నాగేశ్వరరావు పనులు పూర్తి చేయించారు.. ఈ ప్రాంత రైతాంగానికి ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ఎంతగానో ఉపయోగపడుతుంది..ఈ ప్రాంత రైతులు ఆయిల్ ఫామ్ పై దృష్టి సారించాలి..మా ప్రాంతంలో ఆయిల్ ఫామ్ పంట పండదు అనే అపోహ నుండి తుమ్మల బయటకు తీసుకొచ్చారు..ఇక్కడి రైతులు ఆయిల్ ఫామ్ పై ఆసక్తి





చూపుతున్నారు..ప్రకృతి వైపరీత్యాల దృష్ట రైతులు ఆయిల్ పామ్ సాగు చేయాలనీ ఈ ప్రాంత రైతులను కోరుతున్నానని ఈ ఆయిల్ ఫ్యాక్టరీ కి రూపం తెచ్చిన మంత్రికి ధన్యవాదములు అని తెలిపారు. ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి మాట్లాడుతూ.. ఆయిల్ ఫామ్ అంటేనే తుమ్మల నాగేశ్వరరావు అని, ఫ్యాక్టరీ నిర్మాణం త్వరగా పూర్తి అయ్యేందుకు ప్రత్యేక చొరవ చూపారని అన్నారు. రైతులు సంతోషంగా ఉండాలంటే ఆయిల్ ఫామ్ పంటలను వేసుకోవాలని అన్నారు. జిల్లా కలెక్టర్ కె హైమావతి మాట్లాడుతూ.. సాధారణంగా వరిని పండించడం రైతులకు అలవాటైందని, పంట మార్పిడి చేసుకోక పోతే భవిష్యత్తులో ఇబ్బంది పడతారని అన్నారు. ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ నిర్మాణం అనేది ప్రభుత్వ మంచి సంకల్పం అని, లాభదాయకంగా వ్యవసాయం కొనసాగించాలంటే తప్పనిసరిగా ఆయిల్ ఫామ్ సాగు వైపు రైతులు ముందు రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట ఆర్డీవో సదానందం, జిల్లా వ్యవసాయ అధికారి స్వరూపారాణి, ఆయిల్ ఫేడ్ అధికారులు సుధాకర్ రెడ్డి, శ్రీకాంత్ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నిరసనలో రభస!

## ప్రధాని మోడీ దిష్టిబొమ్మ దగ్ధం చేసిన జగ్గారెడ్డి



- అడ్డుకొని దిష్టిబొమ్మ లాక్కెళ్ళిన పోలీసులు
- పంతం నెగ్గించుకున్న జగ్గారెడ్డి
- మళ్లీ తెచ్చి దగ్ధం చేసిన జగ్గారెడ్డి

**సంగారెడ్డి, మార్చి 14 (సిరి న్యూస్):** బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామ్ చందర్ రావు కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ దిష్టి బొమ్మ ను తగలబెట్టడంపై టీపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఫైర్ అయ్యారు. దేశ ప్రజల కోసం రాహుల్ గాంధీ గ్యాస్ కొరతపై నిరసన వ్యక్తం చేస్తే ఆయన దిష్టి బొమ్మను తగలబెట్టడం ఏమిటనీ జగ్గారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు వైఖరికి నిరసనగా శనివారం సంగారెడ్డి పట్టణంలోని కొత్త బస్టాండ్ వద్ద ప్రధాని మోడీ దిష్టి బొమ్మను జగ్గారెడ్డి దగ్ధం చేశారు. పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. కాంగ్రెస్ కార్యకర్తలకు, పోలీసులకు తోపులాట జరిగింది. ఎట్టకేలకు మోడీ దిష్టి బొమ్మ ను కాంగ్రెస్ కార్యకర్తలు దగ్ధం చేశారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మీడియాతో మాట్లాడుతూ దేశంలో గ్యాస్ కొరతతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, హోటళ్ళు, రెస్టారెంట్ లు మూత పడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రష్యా నుండి ఆయిల్, గ్యాస్ దిగుమతి చేసుకోవడంలో మోడీ ఫెయిల్ అయ్యాడని, అమెరికా ఒత్తిడికి తలొగ్గి మోడీ రష్యా నుండి దిగుమతులు చేసుకోలేదన్నారు. రష్యా నుండి దిగుమతి చేసుకుని ఉంటే ఈ పరిస్థితి ఉండేది కాదన్నారు. ప్రజలకు గ్యాస్ ఇవ్వడంలో మోడీ ఫెయిల్ అయ్యాడని, దేశంలో గ్యాస్ దొరుకుతలేదు..హోటళ్ళు కూడా మూత పడుతున్నాయని వాపోయారు. ఇదే విషయమై రాహుల్ గాంధీ పార్లమెంట్ బయట నిరసన వ్యక్తం చేశారన్నారు. తక్షణమే దేశంలో గ్యాస్ కొరత తీర్చి దేశ ప్రజల ఇబ్బందులు తొలగించాలని రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వా నికి సూచన చేశారన్నారు. రాహుల్ గాంధీ సూచనలను పట్టించుకోకుండా రాహుల్ గాంధీ దిష్టి బొమ్మ ను బీజేపీ నేతలు దగ్ధం చేయడాన్ని ఆయన తప్పుపట్టారు. దేశ ప్రజల కోసం నిరసన వ్యక్తం చేయడం కూడా తప్పేనా అని జగ్గారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.



# వీరభద్ర స్వామి ఆలయంలో సిజిఆర్ ప్రత్యేక పూజలు

**గుమ్మడిదల, మార్చి 14 (సిరి న్యూస్ ):** బొంతపల్లి వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలు భాగంగా సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం రాత్రి గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధి లోని బొంతపల్లి శ్రీ భద్రకాళి సమేత వీరభద్రస్వామి ఆలయంలో సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ సంధ్య దంపతులు వీరభద్ర స్వామి ఆలయంలో అభిషేకం నిర్వహించిన అనంతరం భద్రకాళి అమ్మవారి ఆలయం వద్ద కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం రథోత్సవ పూజాలో పాల్గొన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు ఆకుల మాధవి, కుమార్ గౌడ్, చూర్ణం చక్రపాణి, ప్రమీల, మాజీ ఆలయ కమిటీ చైర్మన్ సద్ది విజయభాస్కర్ రెడ్డి, ఆలేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నబోయిన వేణు, గణేష్, హుస్సేన్, పొన్నాల శ్రీనివాసరెడ్డి, ఆకుల సత్యనారాయణ, సూర్యనారాయణ, మాజీ సర్పంచ్ దీపా నరేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ లలిత నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పెట్టుబడి దారి వ్యవస్థను ఎదిరించడానికి మార్క్సిజమే

## సీపీఎం రాష్ట్రదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు

**మెదక్ ప్రతినిధి, మార్చి 14(సిరి న్యూస్ )** పెట్టుబడి దారి వ్యవస్థను ఎదిరించడానికి మార్క్సిజమని సీపీఎం రాష్ట్రదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు అన్నారు. శనివారం నాడు కారల్ మార్క్స 143 వ వర్ధంతి సందర్భం గా మెదక్ లోని కేవల్ కిషన్ భవన్ లో నిర్వహించిన మార్క్స వర్ధంతి సభలో ముఖ్య అతిధి గా హాజరైప్రసంగించారు. ఈ సందర్బంగా చుక్క రాములు మాట్లాడుతూ నేటి సమాజంలో కొనసాగుతున్న ఆర్థిక, సామాజిక దోపిడీని ఎదిరించే మార్గం కారల్ మార్క్స సిద్ధాంతంలోనే ఉన్నద న్నారు.నాడు ప్రపంచ పెట్టుబడి దారి వ్యవస్థ ఆర్థిక సామాజిక దోపిడీ నుండి విముక్తి పోరాటాల రూపకల్పన చేసింది మార్క్స అన్నారు.మార్క్స సిద్ధాంతాల ఆధారంగా లెనిన్ ఆచరణ సిద్దాంతం ఆధారంగా 1917 లో ఏర్పడిన రష్యన్ సోషలిస్ట్ వ్యవస్త కార్మిక వర్గానికి కనీస సౌకర్యాలు కల్పించిందని అన్నారు.నేడు అమెరికా సామ్రాజ్య వాద కాంక్ష తో అనేక దేశాల పై యుద్ధాలు చేస్తుంటే, వాటి నివారణకు ప్రపంచం అంతా కమ్యూనిస్ట్ దేశం చైనా,ఒకప్పటి కమ్యూనిస్టు దేశం రష్యా వైపు చూస్తోందన్నారు.2005 లో అమెరికా లో ఆర్థిక సంక్షోభం వస్తె , సంక్షోభ పరిష్కారానికి మార్క్స పెట్టుబడి గ్రంథంలో నే పరిష్కారం దొరుకుతుందని ప్రపంచ ఆర్థిక వేత్తలు తొంగి చూశారని అన్నారు.2020 లో ప్రపంచాన్నీ కుదిపేసిన కరోనా లో పెట్టుబడి దారి దేశాలన్నీ అతలాకుతలం ఐతే సోషలిస్టు దేశం భౌగోళికంగా ఆర్థికంగా చిన్న దేశం అయిన క్యూబా అనేక దేశాలకు సహాయం చేసిందన్నారు.అంతిమగా దోపిడీ వ్యవస్త ను కూల్చే మార్గం కారల్ మార్క్స చెప్పిన సిద్ధాంతలోనే ఉన్నదని అన్నారు.సిపిఎం పార్టీ మార్క్స ఆశయాల కొనసాగిం పుకు కృషి చేస్తుందన్నారు.మార్చి నెలంతా ప్రజా సమస్యల పై అధ్యయనం పోరాటాలు నిర్వహించాలని సి.పి.ఎం రాష్ట్ర కమిటీ నిర్ణయించిందన్నారు.సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి కె.నరసమ్మ మాటాడుతూ మార్చి 17 న మున్సిపల్ కార్యాలయాలు, తహాశీల్దారు కార్యాలయాల ముందు, ధర్నాలు చేయాలని పిలుపు ఇచ్చారూ.24 వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించాలని , ఈ దర్నాలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమం లో సి.పి.ఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.ఆడివయ్య, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బాలమని, ఏ.మల్లేశం, కే.మల్లేశం, బస్వరాజు,జిల్లా కమిటీ సభ్యులు డి.మల్లేశం,సంతోష్ ,అజయ్,పూర్ణ కార్యకర్తలు యశోద, శౌకత్,కవిత, బాబు, నరేందర్ ,వెంకట్ ,ప్రవీణ్,తుకారాం తదితరులు పాల్గొన్నారు.





# భక్తుల వీరభద్ర నినాదాలతో సాగిన విమాన రథోత్సవం


- రాత్రంతా యువకుల కేరింతలు, మహిళల కోలాటాలు
- ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు
- రథోత్సవానికి భక్తులు భారీ హాజరు

**గుమ్మడిదల, మార్చి 14 (సిరి న్యూస్)** గుడి గంటల హోరు, సన్నాయి రాగాలు, చిన్నారుల నాట్య ప్రదర్శనలు, యువకుల కేరింతలు, మహిళల కోలాటాలు, బ్యాండ్ మేళాలు, లైట్ల చెమక్కుల నడుమ వీరభద్ర నామ స్మరణతో ఆలయ ప్రాంగణం కోలాహలంగా మారింది. శనివారం రాత్రి అందంగా అలంకరించిన విమాన రథోత్సవం ముందు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆదివారం తెల్లవారుజామున విమాన రథోత్సవం వీరభద్ర నామ స్మరణతో ముందుకు సాగింది. వీరభద్ర నామస్మరణతో విమాన రథోత్సవం ముందుకు సాగింది. గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధి లోని బొంతపల్లి (వీరన్న గూడెం) శ్రీ భద్రకాళి సహిత వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలలో ముఖ్య ఘట్టమైన విమాన రథోత్సవం ఆదివారం తెల్లవారుజామున వీరభద్ర నామస్మరణతో, యువకుల కేరింతలు, మహిళల కోలాటం, బ్యాండ్ మేళాలు, సన్నాయి బృందాల రాగాలతో ముందుకు సాగింది. శనివారం రాత్రి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఉత్సాహ విగ్రహాలను తీసుకువచ్చి ఆలయం ముందు రంగురంగుల విద్యుత్ దీపాలతో పాటు అందమైన పూలతో అలంకరించిన విమాన రథోత్సవంలో అధిష్టించారు. రథోత్సవం ముందు ఆలయ కమిటీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, ఈవో శశిధర్ గుప్తా అర్చకుల చేత యజ్ఞ హోమాలను నిర్వహించారు. అనంతరం స్వామివారికి భక్తులు వారికి తోచిన విధంగా మొక్కులను సమర్పించుకున్నారు.



### వీరభద్ర నామ స్మరణతో ముందుకు సాగిన రథోత్సవం

భక్తుల జయహో వీరభద్ర నామస్మరణతో విమాన రథోత్సవం ఆలయ కమిటీ చైర్మన్ మద్ది ప్రతాప్ రెడ్డి కార్యనిర్వహణ అధికారి శశిధర్, వతన్ దారులు జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో ఆలయం నుండి హనుమాన్ దేవాలయం వరకు రథోత్సవం భక్తులు ముందుకు లాగారు అనంతరం అక్కడి నుండి ఆలయం వద్దకు తీసుకువచ్చారు. ఎలాంటి ఇబ్బందులకు గురికా కుండా విమాన రథోత్సవం విజయవంతంగా






ముగిసింది. రథోత్సవ కార్యక్రమంలో గుమ్మడిదల మున్సిపాలిటీ వైస్ చైర్మన్ చిమ్ముల సంధ్య, కౌన్సిలర్లు ఆకుల మాధవి, కుమార్ గౌడ్, చూర్ణం చక్రపాణి, ప్రమీల, విజయలక్ష్మి, పద్మ, ధర్మకర్తలు వీరస్వామి, భాస్కర్ గౌడ్, అశోక్ గౌడ్, మాజీ ఆలయ కమిటీ చైర్మన్ సురభి నాగేందర్ గౌడ్, సద్ది విజయభాస్కర్ రెడ్డి, ఆలేటి శ్రీనివాస్ రెడ్డి, సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, వేణు, గణేష్, హుస్సేన్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు నర్సింగరావు మాజీ ఎంపీటీసీ గోవర్ధన్ గౌడ్, పటాన్ చెరువు మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహిపాల్ రెడ్డి, పొన్నాల శ్రీనివాసరెడ్డి ఆలయ సిబ్బంది సోమయ్య అర్చకులు పాల్గొన్నారు.

### భక్తుల సహకారంతో బ్రహ్మోత్సవాలు విజయవంతం: చైర్మన్

భక్తుల సహకారం గ్రామ పెద్దల ప్రోత్సాహం ఆలయ సిబ్బంది తో బ్రహ్మోత్సవాలలో ముఖ్య ఘట్టాలైన అగ్నిగుండాలు, కల్యాణోత్సవం, విమాన రథోత్సవం విజయవంతంగా ముగిశాయని ఆలయ కమిటీ చైర్మన్ మద్ది ప్రతాప్ రెడ్డి తెలిపారు. ముఖ్య ఘట్టాలైన అగ్నిగుండాలు, కళ్యాణోత్సవం, రథోత్సవ కార్యక్రమాలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరైనట్లు తెలిపారు. గత సంవత్సరం కన్నా ఈసారి ఆలయ



ప్రాంగణంలో సాంస్కృతి కార్యక్రమాలు భక్తులను ఎంతగానో అలరించాయని తెలిపారు. ఈ రథోత్సవ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయ వంతం చేశారని తెలిపారు. ఆలయానికి వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలకుండా ఆలయ సిబ్బంది తగు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.





# ఇఫ్తార్ విందులో పాల్గొన్న మంత్రి దామోదర



**ఆందోల్, మార్చి 14 (సిరి న్యూస్):** రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజ నర్సింహా ఆందోల్ నియోజక వర్గ కేంద్రం లోని జోగిపేట-శ్రీరామ గార్డెన్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, మున్సిపల్ చైర్మన్ కృష్ణారెడ్డి, DRO పాండు, రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ జగన్మోహన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సురేందర్ గౌడ్, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ చిట్టిబాబు, కౌన్సిలర్లు, నియోజకవర్గ మైనారిటీ నాయకులు, జిల్లా వైద్యాధికారి డాక్టర్ వసంత్ కుమార్, డి.ఎస్.పి సత్తయ్య గౌడ్, రెవిన్యూ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

### ప్రశాంతంగా ప్రారంభమైన

# పదవ తరగతి పరీక్షలు



**గుమ్మడిదల, మార్చి 14 (సిరి న్యూస్):** గుమ్మడిదల మండలంలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. గుమ్మడిదల, బొంతపల్లి కేంద్రాల్లో నిర్వహిస్తున్న ఈ పరీక్షలకు మొత్తం 554 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా, మొదటి రోజు తెలుగు పరీక్షకు 553 మంది విద్యార్థులు హాజరయ్యారు. కేవలం బొంతపల్లి పరీక్ష కేంద్రంలో ఒకరు మాత్రమే హాజరు కాలేదని మండల విద్యాధికారి పాలీ తెలిపారు. ఈ రెండు కేంద్రాలకు అన్నారం, దోమడుగు, బొంతపల్లి, గుమ్మడిదల, అనంతారం, కానుకుంట, నల్లవల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు మరియు ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు హాజరయ్యారు. పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు.

**సమయానికి చేరుకున్న విద్యార్థులు** పదవ తరగతి పరీక్షలు మొదటి రోజు పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు సరైన సమయానికి చేరుకున్నారు పరీక్ష కేంద్రాల వద్ద కేటాయించిన గదులు ఎక్కడ ఉన్నాయని నోటీసు బోర్డు బై ఉన్న సమాచారాన్ని తెలుసుకొని పరీక్ష కేంద్రాల కు వెళ్లిపోయారు పరీక్షలు మొదటి రోజు కావడంతో విద్యార్థుల తల్లిదండ్రులు పరీక్ష కేంద్రం వద్దకు తీసుకురావడం కనిపించింది. విద్యార్థులకు గుమ్మడిదల పరీక్ష కేంద్రం వద్ద మనోధైర్యాన్ని నింపుతూ మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్ ప్రోత్సహించి పరీక్ష కేంద్రానికి పంపించారు..

# సంగారెడ్డిలో పీఐబీ వార్తాలాప్ మీడియా వర్క్‌షాప్ !

- ప్రత్యేక అతిథిగా

**జిల్లా కలెక్టర్ ప్రావిణ్య**

**సంగారెడ్డి, మార్చి 14 (సిరి న్యూస్):** సంగారెడ్డి జిల్లా విలేకరుల కోసం ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో (పీఐబీ) హైదరాబాద్ విభాగం ఈ నెల 17న వార్తాలాప్ మీడియా వర్కుషాపును నిర్వహిస్తుంది. స్థానిక జడ్పీ సమావేశ మందిరంలో ఉదయం 10 గంటలకు ఈ కార్యక్రమం ప్రారంభమవుతుంది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పీ ప్రావీణ్య ముఖ్య అతిథిగా హాజరవుతారు. ఈ వర్క్‌షాపులో మహిళపై లింగ ఆధారిత హింస, స్త్రీ సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, జర్నలిజంలో కృత్రిమ మేధ వినియోగంపై అవవగాహన కల్పిస్తారు. ఈ అంశాలపై ప్రముఖ పాత్రికేయురాలు సజయ కాకర్ల, ఫ్యాక్ట్ చెక్ శిక్షణ నిపుణురాలు సత్య ప్రియ బీఎన్ జర్నలిస్టులకు దిశానిర్దేశం చేస్తారు. విలేకరులతో సమన్వయాన్ని బలోపేతం చేయడం, వివిధ కేంద్ర ప్రభుత్వ పథకాలు, పత్రికా రంగంలో వస్తున్న నూతన మార్పులు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై వారికి అవగాహన కల్పించడమే ఈ వర్క్‌షాప్ లక్ష్యం. సంగారెడ్డి జిల్లాకు చెందిన పాత్రికేయులందరినీ ఈ కార్యక్రమంలో పాల్గొనాలని పీఐబీ కోరుతోంది.

पत्र सूचना कार्यालय
PRESS INFORMATION BUREAU
भारत सरकार

# పదో తరగతి విద్యార్థులు ధైర్యంగా పరీక్షలు రాయాలి

- గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్ సూచన



**గుమ్మడిదల, మార్చి 14 ( సిరి న్యూస్ ):** పదో తరగతి వార్షిక పరీక్షలు ప్రారంభమైన సందర్భంగా విద్యార్థులు ధైర్యంగా భయపడకుండా పరీక్షలు రాసి ఉత్తమ ఫలితాలు సాధించాలని గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్ కోరారు. శనివారం గుమ్మడిదలలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రం బయట విద్యార్థులను ఉత్సాహపరుస్తూ వారికి బెస్ట్ ఆఫ్ లక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదో తరగతి పరీక్షలు ఉన్నత చదువులకు మొదటి మెట్టని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి అధిక జీపీఏతో ఉత్తీర్ణత సాధించి గుమ్మడిదల మున్సిపాలిటీతో పాటు మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఇప్పటివరకు చేసిన కృషిని నమ్ముకుని ప్రశాంతంగా పరీక్షలు రాస్తే మంచి ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. పరీక్షల సమయంలో భయాందోళనలకు లోనుకాకుండా ప్రశ్నాపత్రాన్ని జాగ్రత్తగా చదివి సమయపాలనతో సమాధానాలు రాయాలని సూచించారు. పదో తరగతి పరీక్షలు విద్యార్థుల భవిష్యత్తుకు పునాది వేయనున్న కీలక దశ అని, క్రమశిక్షణతో చదివి తమ లక్ష్యాలను సాధించాలని అన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అందిస్తున్న మార్గదర్శకాలను పాటిస్తూ ఆత్మవిశ్వాసంతో పరీక్షలను ఎదుర్కోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆకుల సత్యనారాయణ, పొన్నాల శ్రీనివాస్ రెడ్డి, మంద భాస్కర్ రెడ్డి, విష్ణు వరన్ రెడ్డి, చింతల యాదగిరి, సీకేజీ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు



**గుమ్మడిదల, మార్చి 14 (సిరి న్యూస్ ):** పశువులను ప్రమాదకరమైన గాలికుంటు వ్యాధి నుంచి రక్షించేందుకు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గుమ్మడిదల గ్రామంలో శనివారం పశువులు ఉన్న ఇంటింటికి తిరుగుతూ ఉచిత టీకా కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని ప్రతి వాడలో ఇంటింటికి వెళ్లి దూడలు, ఆవులు, గేదెలు, బర్రెలకు ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ వ్యాధి పశువులలో చాలా వేగంగా వ్యాపించే అంటువ్యాధి కావడంతో రైతులు తప్పనిసరిగా తమ పశువులకు టీకాలు వేయించుకోవాలని ఆమె సూచించారు. ఈ సందర్భంగా మండల పశు వైద్యాధికారి డాక్టర్ అరుణ మాట్లాడుతూ పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించడం ద్వారా పశువులను తీవ్రమైన అంటువ్యాధుల నుంచి రక్షించవచ్చని తెలిపారు. గాలికుంటు వ్యాధి సోకిన పశువులకు నోటి భాగంలో, కాళ్ల వద్ద గాయాలు ఏర్పడి తినలేకపోవడం, నడవలేకపోవడం వంటి సమస్యలు తలెత్తుతాయని తెలిపారు. దీనివల్ల పశువుల ఆరోగ్యం దెబ్బతిని పాల దిగుబడి తగ్గిపోతుందని పేర్కొన్నారు. టీకాలు వేయించడం ద్వారా ఈ వ్యాధిని సమర్థవంతంగా నివారించవచ్చని, పశువులు ఆరోగ్యంగా ఉండటంతో రైతులకు ఆర్థికంగా కూడా లాభం కలుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జూనియర్ వెటర్నరీ అధికారులు అలివేలు, వీరేశం, అశోక్, ప్రియా, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పొన్నాల శ్రీనివాస్ రెడ్డి, ఆకుల సత్యనారాయణ, రైతులు పాల్గొన్నారు.

# రామచంద్రారెడ్డి నగర్‌లో ఉచిత కంటి మూత్రపిండాల వైద్య శిబిరం



**రామచంద్రాపురం, మార్చి 14(సిరి న్యూస్):** రామచంద్రారెడ్డి నగర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఉచిత కంటి మరియు మూత్రపిండాల ఆరోగ్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు కాలనీ అధ్యక్షులు వెన్నవరం మల్లారెడ్డి తెలిపారు. ఈ శిబిరం మార్చి 15, ఆదివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు రామచంద్రారెడ్డి నగర్ కమిటీ హాల్‌లో నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ వైద్య శిబిరాన్ని పిక్సెల్ కంటి ఆసుపత్రి మరియు ఆసియన్ మూత్రపిండాల మరియు మూత్రవాహిక వైద్య సంస్థ (ఏఐఎన్‌యూ) సంయుక్తంగా నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. శిబిరంలో అన్ని వయసుల వారికి కంటి చూపు పరీక్షలు, సమగ్ర కంటి పరీక్షలు, మూత్రపిండాల పనితీరు పరీక్షలు నిర్వహించడంతో పాటు సాధారణ ఆరోగ్య సమస్యలపై వైద్యుల సలహాలు అందించనున్నట్లు తెలిపారు. అలాగే కంటి మరియు మూత్రపిండాల ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం కూడా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ శిబిరంలో అందించే సేవలు పూర్తిగా ఉచితంగా ఉంటాయని, ప్రజలు ఎక్కువ సంఖ్యలో పాల్గొని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని మల్లారెడ్డి కోరారు.

## మెదక్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం










**కొల్చారం మార్చి 14,(సిరి న్యూస్)** మెదక్ జిల్లా కొల్చారం మండలం రాంపూర్ వద్ద నేషనల్ హైవే 765 డీ పై బైక్ ఘోర రోడ్డు ప్రమాదం. నర్సాపూర్ వైపు నుంచి మెదక్ వైపు వెళ్తున్న బైక్ మెదక్ నుంచి సంగారెడ్డి వెళ్తున్న ఆర్ టీ సీ బస్ డీ కొని ముగ్గురు మృతి. మృతులు హవేలీ ఘనపూర్ మండలం బూర్గుపల్లి కి చెందిన తండ్రి కొడుకులు అమృత్ గౌడ్ (51), రిశివర్ధన్ గౌడ్ (13), బొగడ భూపతి పూర్ కు చెందిన సాయ గౌడ్ (32) గా గుర్తింపు.

# కొల్చారం వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

- తండ్రి –కొడుకు సహా ముగ్గురు మృతి
- ప్రమాద స్థలాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ డి.వి . శ్రీనివాసరావు



**కొల్చారం మార్చ్ 14 (సిరి న్యూస్)** మెదక్ జిల్లా కొల్చారం మండలం రాంపూర్ సమీపంలోని జాతీయ రహదారిపై శనివారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. బైక్‌పై ప్రయాణిస్తున్న ముగ్గురు వ్యక్తులు ఆర్టీసీ బస్సును ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందారు. మృతులను హవేలీఘనపూర్ మండలం బూర్గుపల్లికి చెందిన తండ్రి, కొడుకులు అమృత్ గౌడ్ (51), రిషివర్ధన్ గౌడ్ (13) మరియు భూపాతిపూర్‌కు చెందిన సాయి గౌడ్‌గా పోలీసులు గుర్తించారు. వీరు రంగంపేట్‌లో జరిగిన శుభకార్యానికి వెళ్లి తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు సమాచారం. ప్రమాదం తీవ్రంగా ఉండటంతో ముగ్గురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ప్రమాదం జరిగిన విషయం తెలుసుకున్న మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఐపీఎస్ సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించి ప్రమాదానికి గల కారణాలను తెలుసుకున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు తెలిపారు.



# రంజాన్ సందర్భంగా పేదలకు దుస్తుల పంపిణీ





**రామచంద్రపురం, మార్చి 14 (సిరి న్యూస్):** పటాన్‌చెరు నియోజకవర్గం భారతినగర్ డివిజన్ పరిధిలోని బాంబే కాలనీ మసీదులో రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని పేద ముస్లిం సోదరులకు దుస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పటాన్‌చెరు నియోజకవర్గం ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డి, భారతినగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సింధు పాల్గొని అవసరమైన కుటుంబాలకు దుస్తులు అందజేశారు. కార్యక్రమానికి మసీదు సదర్ సమద్, ఖలీల్ హాజరై ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ రంజాన్ పర్వదినం సోదర భావం, దానం, సహకారం వంటి విలువలను ప్రతిబింబించే పవిత్రమైన పండుగ అని తెలిపారు. ప్రతి సంవత్సరం కూడా ఇదే విధంగా పేదలకు సహాయం చేయడానికి తాము ముందుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సర్కిల్ అధ్యక్షుడు పరమేశ్ యాదవ్, మైనారిటీ నాయకులు ఘౌస్, అజీముద్దీన్, కుతుబుద్దీన్, జాకీర్, షకీల్, జావిద్, బాబా, శ్యామ్, జైపాల్, నరేష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే స్థానిక నాయకులు, ముస్లిం మత పెద్దలు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు హాజరయ్యారు.

## నల్ల పోచమ్మ అమ్మవారి దేవాలయంలో


# ఘనంగా కళ్యాణోత్సవం



**గుమ్మడిదల, మార్చి 14 (సిరి న్యూస్ ):** గుమ్మడిదల పురపాలక సంఘం పరిధిలోని 1వ వార్డు దాసరిగడ్డలో నిర్మించిన నల్ల పోచమ్మ అమ్మవారి దేవాలయంలో శనివారం ఘనంగా కళ్యాణోత్సవం, అగ్ని గుండాలు, బోనాల కార్యక్రమాలు నిర్వహించారు. ఈ దేవాలయాన్ని సీజీఆర్ ట్రస్ట్ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి తన సొంత నిధులతో నిర్మాణం చేపట్టారు. సీజీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్మించిన నూతన ఆలయంలో నల్ల పోచమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ అనంతరం అమ్మవారికి కళ్యాణోత్సవాన్ని నిర్మాణ దాతలు చిమ్ముల నరసింహారెడ్డి, లలిత దంపతులు నిర్వహించారు. అనంతరం అగ్నిగుండాల కార్యక్రమం నిర్వహించగా, మహిళలు బోనాలను ఆలయం చుట్టూ తిప్పుతూ భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించి, అమ్మవారి దర్శనానికి అవకాశమిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్, వైస్ చైర్మన్ సంధ్య, మున్సిపల్ కమిషనర్ దశరథ, కౌన్సిలర్ ప్రమీల, కత్తుల రమేష్, నాయకులు పొన్నాల శ్రీనివాస్ రెడ్డి, దాసరి మల్లేష్, దాసరి ఆంజనేయులు, శ్రీనివాస్ యాదవ్, మద్దేటి మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# వక్ఫ్ నమోదు తొలగించాలని కలెక్టర్‌కు వినతి



**మునిపల్లి, మార్చి 14 (సిరి న్యూస్):** మునిపల్లి మండలంలోని ఇబ్రహీంపూర్ గ్రామంలో సొంత పట్టా భూములు రెవెన్యూ రికార్డుల్లో వక్ఫ్ భూములుగా నమోదవడంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పైతర సాయికుమార్ తెలిపారు. ఈ సమస్యను పరిష్కరించాలంటూ మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్‌రావు సూచన మేరకు సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్యను కలెక్టర్ కార్యాలయంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఇబ్రహీంపూర్ గ్రామంలో వర్క్స భూముల పేరిట తప్పుగా రెవెన్యూ రికార్డుల్లో నమోదైన సర్వే నంబర్లను తొలగించాలని కలెక్టర్‌ను కోరారు. సొంత పట్టా భూములు వక్ఫ్ భూములుగా నమోదవడంతో రైతులు రుణాలు తీసుకోవడం వంటి విషయాల్లో ఇబ్బందులు పడుతున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా ఇబ్రహీంపూర్ గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మున్నూరు నాగన్న, సిరాజొదిన్, శేఖర్, శ్రీశైలం, రాములు, రాజు తదితర నాయకులు ఉన్నారు.

# విద్యాభారతి హైస్కూల్ విస్తరణ భవనం నిర్మాణానికి శ్రీకారం




**రామచంద్రాపురం, మార్చి 14(సిరి న్యూస్ ):** రామచంద్రాపురం బ్రాంచ్‌లోని విద్యా భారతి హై స్కూల్‌లో కొత్త విస్తరణ భవనం నిర్మాణ పనులను ఈరోజు పటాన్‌చెరు నియోజకవర్గం ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డి, భారతినగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సింధు ప్రారంభించారు. భారతి విద్యా సమితి ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఈ విద్యా భారతి హై స్కూల్‌లో విద్యార్థులకు మరింత మెరుగైన విద్యా సదుపాయాలు కల్పించాలనే లక్ష్యంతో ఈ విస్తరణ పనులను చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. కొత్త భవనం నిర్మాణంతో విద్యార్థులకు అవసరమైన తరగతి గదులు మరియు ఇతర సదుపాయాలు దుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కవిత, భారతి విద్యా సమితి అధ్యక్షులు దామోదర్ రెడ్డి, ఉపాధ్యక్షులు అవధానులు, కార్యదర్శి గల్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్ రవి, సబ్ కమిటీ అధ్యక్షులు ముకుంద రెడ్డి, ఎల్ఐజీ వీబీహెచ్ఎస్ స్కూల్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, బీహెచ్ఈఎల్ వీబీహెచ్ఎస్ స్కూల్ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్ కృష్ణ గౌడ్ తదితర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# తెల్లాపూర్‌లో మైనార్టీలకు ఈద్ కానుకలు పంపిణీ



**రామచంద్రాపురం, మార్చి 14 (సిరి న్యూస్):** పటాన్చెరు నియోజకవర్గంలోని ముస్లిం మైనార్టీల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నామని పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని మే ఫెయిర్ సమీప దర్గాలో నిర్వహించిన కార్యక్రమంలో మైనార్టీ కుటుంబాలకు "ఈద్ కా తోఫా"లను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మైనార్టీల అభ్యున్నతి కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. పటాన్చెరు నియోజకవర్గంలో మైనార్టీల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని, తన సొంత నిధులతోనూ పేద ముస్లిం కుటుంబాలకు సహాయం చేస్తున్నామని చెప్పారు. అలాగే ఈద్గాలు, మసీదులు, ఆశుర్ఖానాల నిర్మాణానికి కూడా సహకారం అందిస్తున్నామని వెల్లడించారు. భవిష్యత్తులోనూ మైనార్టీ సోదరులకు అండగా నిలుస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దేవేందర్ యాదవ్, బాబ్జి, నాగరాజు, శ్రీశైలం, శ్రీపాల్ రెడ్డి, శ్రీకాంత్‌తో పాటు మైనార్టీ మత పెద్దలు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.







# చరవాణిలోని ఆన్‌లైన్ గేమ్స్‌తో ప్రాణహాని






**వెల్దుర్తి,మార్చి 14,( సిరి న్యూస్):** ఈ మధ్యకాలంలో ఎక్కడ చూసినా యువత చరవాణిలో ఆన్లైన్ గేమ్స్ ఆడుతున్నారు. వాటి వలన ఆన్లైన్ గేమ్ ల కు, అలవాటు పడిన యువత తెలిసిన వారి దగ్గర లక్షల్లో రూపాయిలు అప్పుచేసి ఇంట్లో చెప్తే ఏమంటారో అని భయపడి ఎవరికి చెప్పకుండా ఒంటరిగా ఒత్తిడికి గురవుతూ తర్వాత అప్పులు ఇచ్చినవారికి మొఖం చూపించలేక అలాగే ఇంట్లో వారికి చెప్పలేక చివరికి ఆత్మహత్య చేసుకుంటున్నారు. ఈజీగా మని సంపాదించాలన్న అత్యాశతో యువత అడ్డదారి తొక్కుతూ తక్కువ సమయంలో ఒకేసారి లక్షల్లో రూపాయలు సంపాదించాలని ఆశతో పెట్టుబడి పెట్టి సర్వం కోల్పోతున్నారు. ఆన్లైన్ గేమ్స్, బెట్టింగ్స్, యాప్ ట్రాప్ లో పడి చదువు అలాగే జీవితం నాశనం చేసుకుంటున్నారు. ఒక వైపు చేసిన అప్పులు అలాగే పరువు పోతుందన్న భయంతో ఇంట్లో వాళ్లకు చెప్పలేక ప్రాణాలు తీసుకుంటున్నారు. ఇలాంటి ఘటనలు చాలా వరకే జరిగాయి. సాధారణంగా ఇలాంటి గేమ్స్ లో వచ్చే దానికంటే పోవడమే ఎక్కువ ఉంటుంది కాగా రాష్ట్రంలో ఇలాంటి ఆప్స్ పై నిషేధం ఉన్న ఏలాంటి రెస్ట్రిక్షన్స్ లేకపోవడంతో ఫేక్ వి పి ఎస్ ద్వారా లోకేషన్ మార్చి పెట్టుబడులు పెడుతున్నారు.

- **ఆన్లైన్ గేమ్స్ తో జీవితమంతా చీకటిమయం**
- **సర్వం కోల్పోయి అప్పుల్లో కూడుకుపోయిన వైనం**
- **తీవ్ర మానసిక ఒత్తిడితో ఆత్మ హత్యకు పాల్పడుతున్న యువత**
- **తల్లిదండ్రులు తమ పిల్లలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్న నిపుణులు**

ఇలాంటి వాటిపై తల్లిదండ్రులతో పిల్లల్ని కనిపెట్టుకొని ఉండాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అయినా కొంతమంది యువత తల్లిదండ్రులు మాట వినకుండా అడ్డగోలుగా అప్పులు చేస్తూ యువత ప్రాణానికి ముప్పు తెచ్చుకుంటున్నారు.ఆకర్షిస్తున్న చరవాణిలోని ఆప్స్ నేటి యువతకు టెక్నాలజీ అరచేతులకు వచ్చింది. చదువును పక్కనపెట్టి మరి స్మార్ట్ ఫోన్లో ఎక్కువ సమయం గడుపుతున్నారు. చరవాణి లోని యాప్స్ లలో వచ్చే ఆన్లైన్ గేమ్స్ లలో ఊరించే ప్రకటనలతో ఆకర్షితులు అవుతున్నారు. తక్కువ పెట్టుబడులతో ఎక్కువ లాభాలు వస్తాయన్న ఆశతో అలాగే జీవితం కూడా విలాసవంతంగా జీవించ వచ్చన్న ఊహలతో అప్పులు చేసి మరి పెట్టుబడులు పెడుతున్నారు. మొదట ఫ్రీ గ్రేమ్స్ ఆప్ తో వలవేస్తున్న ఆప్స్ నిర్వాహకులు. వాటికి అలవాటు పడ్డాక ప్రీమియం పేరిట ధర నిర్ణయించి వసూలు చేస్తున్నారు. వీటిల్లో గెలిస్తే రూపాయి లక్షల్లో వస్తాయన్న ఆశతో యువత పెట్టుబడి పెడుతున్నారు. వారిని నమ్మిన కొందరు యువత వారి వలలో చిక్కిపోయి, ఆర్థికంగా చితికిపోతున్నారు. కుటుంబ సభ్యులందరికీ తెలియకుండా పెట్టుబడులు పెడుతు మరికొందరు బయట అప్పులు చేసి ఆడుతున్నారు ఆన్లైన్ గేమ్స్ లో అలాగే బెట్టింగ్స్ లో సంపాదించాక అప్పులు చెల్లించవచ్చని ఆడుతూ వారికి తెలియకుండానే పీకల్లోతో అప్పుల్లోకి కూరుకుపోతున్నారు. అంతా కోల్పోయాక ఏం చేయాలో తెలియక కొందరు ప్రాణం తీసుకుంటున్నారు. మరి కొందరు కన్నవారికి చెప్పి ఆస్తులన్నీ అమ్మి కడుతున్నారు. ఇప్పటికైనా యువత తల్లిదండ్రులు కలగ చేసుకుని వారి పిల్లలను ఎల్లవేళలా గమనిస్తూ వారికి మంచి చెడులు చెప్పాలని అలాగే అనవసరమైన యాప్ లలో అప్పులు చేసి ప్రాణాల మీదికి తెచ్చుకోవద్దని కూడా నిపుణులు హెచ్చరిస్తున్నారు.





Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.